‘రిమ్స్’ అధికారులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ముండ్లమూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో భాగంగా గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించి నందుకు గాను రిమ్స్ వైద్యులైన ఫైరోజ్ అన్వర్, ప్రియాంక, బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్, వి జ్యోతి , ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు లను పోలవరం గ్రామ సర్పంచి నంబూరి లీలమ్మ యేసు ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య నిపుణులైన రిమ్స్ వైద్యాధికారులచే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మేర మందులు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

వృద్ధులకు దాతల సహకారంతో అన్నదానం

విశాలాంధ్ర-దర్శి : దర్శి సాయి వృద్ధాశ్రమంలో దాతల సహకారంతో వృద్ధులకు నిత్య అన్నదానం చేస్తున్నారు. నిర్వాహకుడు రఫీ దాతల సహకారంతో జరుగుతుందని చెప్పారు. గురువారం పట్టణానికి చెందిన షణ్ముఖ జ్యువలరీ యజమాని పత్తిపాటి లోకేష్ ఆచారి ధరిణీజ పుత్రిక హిమజ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానము వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సుదర్శన ఆచారి రేణుక మహేష్ ఈ కార్యక్రమం నిర్వహించారు.

దర్శిలో కల్తీపాల గుట్టు రట్టు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో ఏళ్ల తరబడి గుట్టుగా సాగుతున్న వ్యాపారాన్ని గుట్టురట్టును అడిషనల్ ఎస్పీ(జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్) అధికారి బి భవాని హర్షవర్ధన్‌రెడ్డి వల పన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. గత ఏడాది క్రితం స్థానిక ఎల్ఐసి కాలనీలో నరసరావుపేటకు చెందిన వ్యక్తి కల్తీ పాలు తయారు చేస్తున్న విషయం తెలిసి దాడి చేసి పట్టుకున్నారు. అది మరువకము ముందే మరో దందాకు తెరలేపిన మరో కల్తీ వ్యాపారిని గురువారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పాల కల్తీకి సంబంధించి విశ్వసనీయ సమాచారం అందడంతో దర్శి పట్టణంలోని గాంధీనగర్ పాల కేంద్రంపై దాడులు చేసి యజమాని అయిన యేరువ పుల్లారెడ్డి అరెస్టు చేశారు. పాలలో కొవ్వు శాతాన్ని పెంచేందుకు సాధారణ పాలలో ఆయిల్, ఉప్పు కలిపి 120 లీటర్ల కల్తీ పాలను తయారుచేసి వాటిని సాదారణ పాలలో కలుపుటకు ప్రయత్నిస్తుండగా గుర్తించి, వాటిని సీజ్ చేసి ల్యాబ్ టెస్ట్‌కి పంపినట్లు తెలిపినారు. కల్తీ వ్యాపారి యేరువ పుల్లారెడ్డి పై మరియు అతనికి సహకరించిన వారిపై సెక్షన్ 26(2)(ఐఐ) 27 (1) ఎఫ్ ఎస్ ఎస్ యాక్ట్-2006 ప్రకారం పి51 సెక్షన్ 49 యాక్ట్ ప్రకారం జెసి కోర్టు ఒంగోలు హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా దర్శి పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ తనఖీలలో విజిలెన్స్ సీఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ నరసింహుడు, వీరోఫుడ్ ఇన్స్పెక్టర్, వీఆర్వో దర్శి-3 మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బాల త్రిపురసుందరి దేవిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : త్రిపురాంతకంలో వెలసినటువంటి శ్రీ బాల త్రిపురసుందరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా మాజీ మంత్రి వర్యులు శిద్దా రాఘవరావు శ్రీమతి లక్ష్మీ పద్మావతి దంపతులు పాల్గొని ముందుగా శివాలయాన్ని దర్శించి పూజలను నిర్వహించారు. తరువాత ఆలయ ఈఓ చెన్నకేశవ రెడ్డి మరియు వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. తరువాత అమ్మ వారికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ అభిషేకాన్ని నిర్వహించారు. తదనంతరం వేదపండితులు దంపతులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- మునిసిపల్ చైర్మన్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపకల్పన చేశారని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం 6వ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేయడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ డివిఎస్ నారాయణరావు, కౌన్సిలర్ దాసరి పద్మ, దాసరి మురళి, రామణబోయిన శ్రీను, కో ఆప్షనల్ సభ్యులు చింతం శీను, సయ్యద్ నాయబ్ రసూల్, తిరుపతయ్య, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దందా

- రేషన్ దందాలో నయా ట్రెండ్
- నేరుగా ప్రజాప్రతినిధికి వాటాలు
- డీలర్ల వద్ద తక్కువ ధరకు కొనుగోలు
- మరొకరు రాకుండా ‘మోనోపోలి’

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : నాగులప్పలపాడు మండలంలో రేషన్ బియ్యం దందా కొంత పుంతలు తొక్కింది. అన్ని టీడీపీ వైసీపీ అన్న తారతమ్యం లేకుండా రేషన్ బియ్యం వ్యాపారాన్ని అధికార పక్షం చేసుకోవడం పరిపాటి. గత ఏడాదిగా ఈ వ్యాపారం జరుగుతున్న తీరు మాత్రం ఒకింత ప్రత్యేకంగా ఉంది. రేషన్ రాజా చిల్లర భోజ’ అన్న చందంగా ఈ అక్రమ వ్యాపారంలో ‘మోనోపోలీ’ విధానం అమలులోకి రావడం గమనార్హం.

వ్యాపారం తీరు ఇలా : గత టీడీపీ హయాంలో రేషన్ బియ్యం వ్యాపారంలో డీలర్ల హవా ఎక్కువగా నడిచేది. పలుకుబడి ఉన్న డీలర్లే రేషన్ కొనుగోలు చేసి అక్రమ మార్గంలో తరలించి సొమ్ము చేసుకొనేవారు. అందుకు ప్రతిగా, తమకు బియ్యం విక్రయించే డీలర్లకు పెట్టుబడులు పెట్టి మరి డీడీలు తీయించేవారు. ఇక రాజకీయ అండదండలతో వ్యాపారం చేసుకొనే వారు మార్కెట్లోకి వచ్చి పోటా పోటీగా బియ్యం కొనుగోలు చేసేవారు. అయితే ప్రస్తుతం వైసీపీ అధికారంలోకి వచ్చిన ఎండీయూ ఆపరేటర్లుకు వాటాలు వచ్చాయి. దీంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా రేషన్ బియ్యం వ్యాపారంలో ఏకపక్ష విధానం అమలులోకి వచ్చింది. నేరుగా ముఖ్య ప్రజాప్రతినిధి అనుచరులే రంగంలోకి ఉన్నారు. వీరి నుంచి మండలాల వారీగా నెలనెల మామూళ్లు వెళ్లడం పారిపాటి. ఇక ముఖ్య ప్రజాప్రతినిధి సైతం తానే వ్యాపారం చేస్తుండడంతో మరొకరు సరుకు కొనుగోలు చేయకుండా అడ్డుకోవడం

చెప్పిందే ధర : ప్రస్తుతం నాగులుప్పలపాడు మండలంలో అధికార పార్టీ నేత అనుచరుడు రేషన్ దందా చేస్తున్నాడు. సాధారణంగా ప్రజల నుంచి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని డీలర్లు కొనుగోలు చేస్తాడు. అనంతరం రూ.16కు అక్రమ వ్యాపారులు విక్రయిస్తాడు. అయితే ఇక్కడ వ్యాపారంలో మోనోపోలీ ఉండడంతో డీలరు వద్ద నుంచి రూ.14కు మాత్రమే బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో తమ చేతిలో ఏమి ఉండడం లేదని రేషన్ డీలర్లు వాపోతున్నారు. ఇక అందుకు ఆ మేరకు ప్రజల వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ భారాన్ని డీలర్లు ప్రజలపై మోపుతున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన బియ్యాన్ని బయట గరిష్ట ధరకు విక్రయించుకుంటున్నారు. మొత్తంగా ప్రతి నెల వాటాలు వెళ్లేలా నియోజకవర్గంలో ఒక ఒడంబడిక కదిరినట్లు సమాచారం.

బయటవాళ్లు వస్తే నిలిపివేతే : గతంలో ఇక్కడి రేషన్ బియ్యాన్ని మేదరమెట్ల, చీరాల, ఉప్పుగుండూరుకు చెందిన బియ్యం వ్యాపారులు కొనుగోలు చేసేవారు.. అప్పుడు వీళ్ల మధ్య ధరలో పోటీ ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మూడు నెలల క్రితం మేదరమెట్లకు చెందిన ఓ వ్యక్తి రేషన్ డీలర్ల వద్ద బియ్యం కొనుగోల చేశాడు. ఆ లారీని మండలంలోకి కండ్లగుంట సమీపంలో నిలిపివేశారు. ఇది తమ అడ్డా అంటూ ముఖ్య ప్రజాప్రతినిధి అనుచరుడు అడ్డుకున్నాడు. అధికార పార్టీ అండదండలు, అధికారులు కూడా స్థానిక చోటా నేతకే మద్దతు తెలపడంతో ప్రస్తుతం బయటవాళ్లు ఈ వైపు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇక ఒంగోలుకు చెందిన ఓ కార్పొరేటర్ భర్తకూడా గతంలో అడపాదడపా బియ్యం కొనుగోలు చేశాడు. ఇక అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చినా... దాడులు జరగకపోగా, సమాచారం ఇచ్చిన వారిపైనే ప్రతిదాడులు జరిగే అవకాశం ఉండడంతో ఎవరూ కూడా మాట్లా డడం లేదని సమాచారం ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ అక్రమ వ్యాపారాన్ని పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

21న ఎంపీ మాగుంట పర్యటన

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఈనెల 21న జిల్లాలో పర్యటించనున్నట్లు తన కార్యాలయం మేనేజర్ సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 21 ఉదయం ఏడు గంటల 30 నిమిషాల నుండి ఒంగోలులోని రామ్ నగర్‌లో ఉన్న తన కార్యాలయంలో ఎంపీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 7.00 నుండి ఒంగోలు నగరంలో కొలువుతీరిన దేవీ నవరాత్రుల అమ్మవారి ఉత్సవాల్లో మాగుంట పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులు వేసవి సెలవులను గ్రంథాలయంలో గడపండి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని విద్యార్థిని, విద్యార్థులు దసరా పండుగ సెలవులను స్థానిక గ్రంథాలయంలో గడపాలని గ్రంథపాలకురాలు యన్.యమ్ ప్రసన్న కుమారి తెలిపారు. గత ఐదు రోజుల నుంచి గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులకు గురువారం ‘చదవటం మాకిష్టం’ కార్యక్రమంలో జరిగిందన్నారు. విద్యార్థులతో డ్రాయింగ్, కథలు చెప్పటం,రాయటం మొదలగు విషయాలు, కో-కో వారితో నేర్పించడం జరిగిందన్నారు. ఈ దసరా సెలవులను విద్యార్థులు గ్రంథాలయంలో వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

మౌలిక వసతులు కల్పిస్తా ఆశీర్వదించండి

-మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి ఆశీర్వ దిస్తే గ్రామాల్లో అంతర్గత రహదారులు, తాగునీరు, మురుగు కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తానని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలకు భరోసా ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి లేక రహదారుల్లో అడుగు కొక గుంత, మురుగునీరు రోడ్లపైనే ఉండి దుర్వాసనతో పాటు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం, కనిగిరి మండలంలోని రాజమణి వారిపల్లి, గుండ్లపాలెం, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో ‘మన ఊరు మన ఉగ్ర’ కార్యక్రమం జరిగింది. ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గానికి వెలిగొండ ప్రాజెక్ట్, ట్రిబుల్ ఐటీ, నిమ్జ్ ఏర్పాటు, సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం, నడికుడి కాళహస్తి రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, రాచమల్ల శ్రీనివాస్‌రెడ్డి, షేక్ గుడిపాటి ఖాదర్, కోట సురేష్ బాబు, రీటా ఫయాజ్, షేక్ వాయిదా, షేక్ కరి మున్నీసా, పార్వతి, షేక్ నజముద్దీన్, షేక్ షరీఫ్, ఆర్.ఎం.పి శేఖర్ పాల్గొన్నారు.

నేటి నుంచి టి.కృష్ణ వర్ధంతి కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో టి.కృష్ణ వర్ధంతి కార్యక్రమాలు ఈనెల 20,21వ తేదీలు ఒంగోలు సివిఆర్ రీడింగ్ రూమ్‌లో జరుగుతున్నాయని టి కృష్ణ మెమోరియల్ కల్చరల్ సొసైటీ సభ్యులు పివిఆర్ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమాల్లో 20వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి క్విజ్ పోటీలు 21వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి పాటలు పోటీలు జరుగుతాయని అనంతరం సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలోక్విస్ విద్యాసంస్థలు అధినేత నిడమానూరు నాగేశ్వరరావు, ఒంగోలు డి.ఎస్.పి విక్రమ్ శ్రీనివాస్ రావు, సరస్వతి విద్యాసంస్థలు చైర్మన్ ఏవి రమణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్ నారాయణ, డాక్టర్ రాయపాటి ప్రసాద్ రావు, నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ కొర్రపాటి సుధాకర్, కే అరుణ, టి అరుణ, సూర్య కుమారి, అంకమ్మ రావు,మెడిసల మల్లికార్జున, కుర్ర ప్రసాద్ రావు, పొన్నూరు వెంకట శ్రీనివాసులు పాల్గొంటున్నారన్నారు. అనంతరం టి కృష్ణ తనయుడు సినీ హీరో గోపీచంద్ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తారు. తదనంతరం పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తారు. సభానంతరం చందు డాన్స్ అకాడమీ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కావున ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

నూతన పంటల సాగుతో రైతులకు లాభాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రైతులు నూతన పంటల సాగుతో మంచి లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అరోమా మిషన్‌లో భాగంగా జిల్లాలోని రైతులను ఆరోమా పంటల సాగుకు ప్రోత్సహించే క్రమంలో ఉద్యానశాఖ చేపట్టిన రైతుల విజ్ఞాన యాత్రను గురువారం కలెక్టరేట్ వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని గిద్దలూరు, బెస్తవారిపేట, కంభం, మార్కాపురం ప్రాంతాల్లో సాగులో ఉన్న ఆరోమా పంటలను చూపి రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో ఒంగోలు, దర్శి ప్రాంతాలకు చెందిన దాదాపు 25 మంది ఔత్సాహిక రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోమా పంటల సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ఏడాది 300 ఎకరాల్లో ఆరోమా పంటల సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. విజ్ఞాన యాత్రకు వెళుతున్న రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం అరోమా పంటలకు మంచి డిమాండ్ ఉందని, అందువల్ల జిల్లాలో సాగులో ఉన్న లెమన్ గ్రాస్ పంటను పరిశీలించడానికి వెళుతున్నామన్నారు.

వెలుగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం

ధర్నాలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఈదా

విశాలాంధ్ర-మార్కాపురం : తాము అధికారంలోకి వస్తే సంవత్సర కాలంలో పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వాగ్దానం చేసి అదికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక ప్రెస్‌క్లబ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన ధర్నా కార్యక్రమంలో ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చురుగ్గా సాగాయే తప్ప జగన్ హయాంలో ఏ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వెలుగొండ ప్రాజెక్టుపై జగన్మోహన్‌రెడ్డి మాయమాటలతో కాలం వెళ్లబుచ్చుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పశ్చిమ ప్రకాశంలో వేసిన పంటలు పండక రైతులు, వ్యవసాయ కూలీలు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని వీరంతా జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుందని కావున దీనిని పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పార్టీ నాయకులు అందజేశారు.

ఎయిడెడ్ టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : డీవైఎఫ్ఐ

విశాలాంధ్ర-దర్శి : ఎయిడెడ్ టీచర్ పోస్టులు వెంటనే డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కె. వి. పిచ్చయ్య, కె. ఎఫ్ బాబు మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలలు గిద్దలూరు సెయింట్ పాల్స్ హైస్కూల్ 8 ప్రైమరీ స్కూల్ 6, చేకూరపాడు ఎస్విఎస్ ఓరియంటల్ హై స్కూల్ 7, ఈతముక్కల ఎయిడెడ్ యూపి స్కూల్ 7,మొత్తం 28 టీచర్ పోస్టులు మంజూరు అయాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ (ఎస్టాబ్లిష్మెంట్ రికగ్నిషన్ అడ్మినిస్ట్రేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ స్కూల్స్ అండర్ ప్రైవేట్ మేనేజ్మెంట్స్) రూల్స్1993 సంవత్సరంలో ఇచ్చిన జీఓ నెంబర్ 1 ప్రకారం ఎయిడెడ్ పోస్టులు భర్తీకి నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వ అధికారులు పాటించాలన్నారు, ఈ పోస్టులు భర్తీ చేసే విధానంలో ఎటువంటి అవకతవకలు, అవినీతి ఆరోపణలకు తావు లేకుండా ప్రభుత్వ అధికారులు నిజాయితీగా భర్తీ చేయాలన్నారు, మరో వైపు వైద్య ఆరోగ్యశాఖలో జరిగే పోస్టులు భర్తీని కొందరు ఆదాయం అనరుగా మార్చుకుంటున్నారు, ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా మా విధానం మారదు మేముఇంటే అనే విధంగా వైద్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నతాధికారుల అండదండలతోనే వాళ్ళ ఇష్టా రాజ్యంగా అర్హులైన అభ్యర్థులకు కాకుండా అనర్హులకు ఉద్యోగాలు పెద్ద మొత్తంలో నగదు తీసుకొని ఉద్యోగాలను అమ్ముకుంటున్న వైద్యశాఖ ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలి. ఆయా పోస్టు బట్టి చేసే సమయంలో అర్హతలను పరిశీలించి ఎంపిక చేయాల్సిన ఉన్న వాటినేమి పట్టించుకోకుండా తమకు అనుకూలమైన వారికి కట్టబెట్టారు అని ఆరోపణలు ఉన్నాయి ప్రభుత్వ అధికారులన్నా ప్రభుత్వం అన్న నిజాయితీగా నిబద్ధత ఉండాల్సిన వారే ఇటువంటి అవకతవకలకు ఆరోపణలకు పాల్పడుతుంటే నిరుద్యోగులకు ప్రభుత్వాలంపైన ప్రభుత్వ అధికారుల పైన నమ్మకం లేకుండా పోతుంది అన్నారు. ఈ విషయాలన్నిటి పైన జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ఇటువంటి ఆరోపణలు పాల్పడిన వారి పైన వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రకటన ద్వారా తెలియచేశారు.

‘జగనన్న భూ హక్కు భూ రక్ష’ సమావేశం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం కందులపురంలో గురువారం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ బి.తిరుపాలమ్మ అధ్యక్షతన జగనన్న భూ హక్కు మరియు భూ రక్షపథకం సమావేశం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలతో అవగాహన సమావేశం ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ మరియు సిబ్బంది తమ పరిధిలోని గృహాలకు వెళ్లి సర్వే సమయంలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పి. జోష్యులూ, జనార్దనరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన **Axis Bank Limited**, గుంటూరు బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నార్నె రమేష్ గారికి ది.12-03-2013,25-07-2014 మరియు 16-02-2022న మూడు వేరు వేరు విక్రయ దస్తావేజు నెంబర్లు 1836/2013, 6565/2014 మరియు 1556/2022 యస్.ఆర్.ఓ. ఒంగోలు ద్వారా పుష్పితెర్ల తిరుపతమ్మ వగైరాలు మరియు నాగభైరవ వినీత కుమారి గారి తరపున జి.పి.ఏ. ఏజెంట్ అయిన బెల్లం అనిత కుమారి గార్ల వలన సంక్రమించినది. సదరు నార్నె రమేష్ గారు అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజులు అయిన విక్రయ దస్తావేజు నెంబర్లు 3263/1981,1003/1994 మరియు 7836/2005 యస్.ఆర్.ఓ. ఒంగోలు గల డాక్యుమెంట్లు పోయినవని, దొరక లేదని తెలిపియున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజులపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరు చేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 15 రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ వలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచిఆస్తిగా భావించి లోను మంజూరు చేయ బడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు: ప్రకాశం డి॥, ఒంగోలు సబ్.డి॥, టంగుటూరు(మం & గ్రామం).

అయిటం నెం.1: దస్తావేజు నెం.1836/2013 తాలూకు ఆస్తి సర్వే నెం.174లో య.0-69సెంట్లు భూమికి హద్దులు. తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: యం.కోటయ్య వగైరాల భూమి, పడమర:వై.వెంకటాద్రి వగైరాల భూమి, ఉత్తరం: సి.హెచ్. సుబ్బయ్య వగైరాల భూమి.

అయిటం నెం.2: దస్తావేజు నెం.6565/2014 తాలూకు ఆస్తి సర్వే నెం.181లో య.0-62సెంట్లు భూమికి **హద్దులు. తూర్పు:** యం. లింగయ్య భూమి, **దక్షిణం:** టి. రాగమ్మ భూమి, **పడమర:** యన్. వెంకటేశ్వర్లు భూమి, **ఉత్తరం:** టి. సుబ్బయ్య భూమి.

అయిటం నెం.3: దస్తావేజు నెం.1556/2022 తాలూకు ఆస్తి సర్వే నెం.882లో య.3-00సెంట్లు భూమికి **హద్దులు. తూర్పు:** యన్. రుక్మిణి భూమి, **దక్షిణం:** కె. శ్రీనివాసరావు వగైరా భూమి, **పడమర:** పి. వెంకట దీపక్ భూమి, **ఉత్తరం:** జి. సుబ్బమ్మ భూమి.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం విజయవంతంగా నిర్వహిద్దాం

జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర - ఒంగోలు : అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా పోలీస్ గ్రౌండ్‌లోని పోలీస్ అమరవీరుల స్మృతి స్తూపం వద్ద స్మృతి పరేడ్ రిహార్సల్ గురువారం జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ స్వయంగా పరిశీలించి పరేడ్‌ను నిర్వహించడంలో సిబ్బందికి కొన్ని మెళుకువలు మరియు సలహాలను సూచించారు. గురువారం మరింత పెరేడ్ ప్రదర్శనను ఉత్సాహంగా, అద్భుతంగా చేయాలని సూచించారు. అలాగే అక్కడ జరుగు తున్న ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలో భాగంగా నిర్వహిం చాల్సిన వివిధ కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలు విజయ వంతంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకకు ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖుల రాక, వారి ఆహ్వానం, పార్కింగ్, పెరేడ్ నిర్వహణ మరియు మొదలైన అన్ని విషయాలను కూలం కషంగా చర్చించి, తగిన ఆదేశాలు అధికారులకు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, డిఎస్‌బి, డి.ఎస్.పి మరియాదాసు, ఆర్ ఐ లు శ్రీ హరి రెడ్డి, హరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పేదప్రజల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ ఏ వేణుగోపాలరావు తెలిపారు. గురువారం మండలంలోని రామచంద్ర కోట గ్రామంలో తహసీల్దార్ ఏ వేణుగోపాలరావు మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యల్లేష్‌లు సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించి ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట సర్పంచ్ యోబు, వెంకటేశ్వర్ రెడ్డి, చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ సాయి ప్రశాంతి, కొర్రపోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్ భార్గవి పాల్గొన్నారు.

పేదల వద్దకే మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : జగనన్న సురక్ష కార్యక్రమంతో పేద ప్రజలకు ఇంటి దగ్గర వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం డిఎల్డిఓ బివీఎస్ సాయికుమార్ అన్నారు. గురువారం యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని జగనన్న సంకల్పించిన ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. జగనన్న 150 రకాల మందులు హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉంచారని, మందులు అవసరమైనప్పుడు ఈ కేంద్రానికి వచ్చి ఉచితంగా మందులో పొందవచ్చని ప్రజలకు తెలియచేసారు. డాక్టర్లతో మాట్లాడి ప్రజలు ఎక్కువగా ఏ ఆరోగ్య సమస్యలతో బాధపుతున్నారని అడిగి తెలుసు కున్నారు. ప్రజలు ఆహార శైలి మార్చుకునే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు వలి, రాములు నాయక్ పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధి లోని ఉసుల్లపల్లి గ్రామంలో గురువారం ధారా రామయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి చేతుల మీదుగా నూతన గృహప్రవేశానికి రిబ్బన్ కటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన వరికూటి

విశాలాంధ్ర-దర్శి : టీడిపి దర్శి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు కుమార్తె ఓణీల వేడుకలకు దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు హాజరయ్యారు. యాదగిరి వాసు ఆహ్వానం మేరకు ఓణీలా ఫంక్షన్ కు హాజరై వాసు కుమార్తెను వరికూటి నాగరాజు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి టౌన్ జనసేన నాయకులు షేక్ ఇర్షద్, సందు కోటి, అబ్బు సుబ్బు జనసైనికులు సందు నరేష్, పోతంశెట్టి హరికృష్ణ, యర్రంశెట్టి అరవింద్, సందు రాధా, సందు బద్రి జన సైనికులు పాల్గొన్నారు.

బొబ్బూరి శ్రీనివాసులు అకాలమరణం బాధాకరం

– మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గ్రామానికి చెందిన బొబ్బూరి శ్రీనివాసులు అకాల మరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. సీఎస్ పురం గ్రామానికి చెందిన బొబ్బూరి శ్రీనివాసులు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపం తెలిపారు. బాబన్న అంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించి తరచుగా వచ్చి కలిసే వాడని పేర్కొన్నారు.శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్టగట్టు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాల నూతన భవన నిర్మాణాలను గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం గొట్లగట్టులోని తుంగభద్ర కాలనీలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కుంటూ అందరు బాగున్నారా అంటూ ఆప్యాయతగా పలకరించారు. ఇంటి యజమానులకు సంక్షేమ పథకాల కరదీపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైకాపా కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి పశువైద్యాధికారిని వి.రాజ్యలక్ష్మి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉప్పుటూరు పెద వెంకటయ్య గోనుగుంట్ల శ్రీనివాసులు నాయకులు ఉడుముల పెద్ద కాశిరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతగా జాతీయ గీతాలాపనలో పాల్గొనాలి

గుంటక సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : జాతీయ గీతాలాపనలో ప్రతి ఒక్క పౌరులు బాధ్యతగా పాల్గొనాలని రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి కోరారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద గురువారం ఉదయం జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ఆయనతోపాటు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, పట్టణవాసులు, పరిసర ప్రాంతాలవాసులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో తనతోపాటు, పట్టణ వాసులు, మిత్రులు, గత 29 రోజుల నుండి ప్రతిరోజు సరిగ్గా ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో గురువారం 30వ రోజుకు చేరిన సందర్భంగా 150 మందికి అల్పాహారం, ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పౌరులకు జాతీయ గీతం యొక్క ప్రాముఖ్యతను గౌరవాన్ని తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి మిత్రులు, పట్టణ వాసులతో పాల్గొనడం జరిగిందని తెలిపారు. రోజులో ఒక్కసారైనా జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించి దేశభక్తిని చాటు కోవాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాగే జాతీయ గీతాలాపన లో ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలుని హరిహరరావు, పాత్రికేయులు వెన్న శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం పామూరు చేరుకుంటున్న క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బలసాని కోటయ్య అన్నారు. గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్లో విలేకరుల సమావేశం జరిగింది. టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్యదర్శి తాతపూడి బ్రాక్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల ఎస్సీ సెల్ నాయకులు, ఇతర మండలాల కార్యకర్తలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుల్లా బాల బాబు, గోన వెంకటయ్య, మాసిపోగు ఎర్రయ్య, గోన ప్రతాప్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : చంద్రబాబునాయుడును జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా నిరాధారమైన ఆరోపణలతో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన సైకిల్ యాత్రలో భాగంగా 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కనిగిరి నియోజకవర్గంలో పామూరు చేరు కుంటుందని వెలిగండ్ల మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల ఎస్సీ సెల్ నాయకులు ఉదయం 10 గంటలకు పామూరు చేరుకోని ఎమ్మెస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని టీడీపీ వెలిగండ్ల మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య కోరారు.

చేతివృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థిక సహాయం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : చేతివృత్తులపై ఆధారపడిన బీసీ కులస్తులకు ఆర్థిక సహాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం. చేదోడుగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. జగనన్న చేదోడులో భాగంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో వరుసగా నాల్గవ ఏడాది విధులను జమ చేయడానికి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు ట్రైనీ కలెక్టర్ శ్రీ శౌర్యమన్ పటేల్, మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, పి.డి.సి.సి. బ్యాంకు ఛైర్మన్ శ్రీ వై.ఎం.ప్రసాదరెడ్డి, వివిధ బి.సి. కార్పోరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు వీరు బ్యాంకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మేదర కార్పొరేషన్ చైర్ పర్సన్ కె. లలితా నాంచారమ్మ, వైష్ణవ కార్పొరేషన్ చైర్మన్ టీ. మనోజ్ కుమార్, రజక కార్పోరేషన్ డైరెక్టర్ ఎం. శ్రీదేవి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బి. లక్ష్మీ నారాయణ, సూర్య బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం తురిమెళ్ల గ్రామంలో గురువారం నూతనముగా నిర్మించిన 32/11 కే.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను గిద్దలూరు నియజకవర్గ శాసన సభ్యుడు అన్నా వెంకట రాంబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అన్నా నూతన సబ్ స్టేషన్ లో ప్రత్యేక పూజలు చేశారు. అన్నా మాట్లాడుతూ తురిమెళ్ళ, మదారుపల్లి, నర్సిరెడ్డిపల్లి, గ్రామాల ప్రజలకు తురి మెళ్ళ సబ్ స్టేషన్ ఏర్పాటుతో విద్యుత్ సమస్యలు తొలగిపో తాయని. మన ప్రాంతం భూగర్భ జలాల మీద ఆధార పడి ఉన్న ప్రాంతం కావడంతో పైర్లు, వ్యవసాయానికి రైతులు విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారని. వీటన్నిటికీ విద్యుత్, నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు, రైతులు, వివిధ రంగాల వారి సమస్యలు తీర్చడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నా అన్నారు. 90 రోజుల్లోనే సబ్ స్టేషన్‌లు పూర్తి చేయడం జరిగి ప్రయో జనం చేకూరేలా చేయడం జరు గుతుం దన్నారు. ప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వాని ంచారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు సహకరించిన ముఖ్య మంత్రి జగనన్న కు, మంత్రి వర్యులు, పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జగన్ పని అయిపోయింది

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్న జగన్‌రెడ్డి పని అయిపోయిందని గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి గారు వైసీపీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కొమరోలు మండలం నాగిరెడ్డి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన "బాబుతో నేను" కార్యక్రమంలో పాల్గొన్న అశోక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి పందబోయిన భూపాల్ పందనబోయిన మహేష్ కటారు బాలరాజు మల్లె శ్రీను ప్రతాప్ రెడ్డి కొత్తకోట ఆవులయ్య కొత్తకోట రాజగోపాల్ ఏరువ శేఖర్ పందనబోయిన శేఖర్ మండల రైతు అధ్యక్షులు బిజ్జం రవీంద్రా రెడ్డి బిజ్జం వెంకట్రామిరెడ్డి గోడి ఓబుల్ రెడ్డి నాయుడు మాజీ ఎంపీటీసీ బొడ్డు రంగయ్య మాజీ సర్పంచ్ బోయిళ్ళ బాలిరెడ్డి వీరణరాయణ రెడ్డి పేరాల వెంకటనర్సయ్య ప్రసాద్ పుల్లయ్య రవి కాసిరావు పందిళ్ళ నారాయణ శ్రీను బొమ్మని శ్రీనివాసులు వెంకటస్వామి యాలగాని శ్రీనివాసులు రామచంద్రయ్య పందిళ్ళ రాంమోహన్, దూదేకుల రంతూ ఉన్నారు.

అందరి ఆరోగ్యమే జగనన్న లక్ష్యం : ఎంపీపీ వాకా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సంక్షేమంతో పాటు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా అందరికీ వైద్య సేవలు అందిస్తున్నారని ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మరిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి కోరారు. గురువారం మర్రిపూడి మండలంలోని కూచిపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచి హనుమంతరావుతో కలిసి ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. మరిపూడి వైద్యాధికారిని డాక్టర్ సిహెచ్ సంగీత పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ సుగుణ డాక్టర్ ప్రీతి డాక్టర్ దివ్యలు 461 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు వారిలో 8 మందిని ఆరోగ్య శ్రీ కి సిఫార్సు చేశారు 26 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. 135 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిబాబు మాజీ ఎంపీపీ నాగయ్య ఎంఈఓ సిహెచ్ఓ నాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి గాయత్రీ దేవి ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు ఎన్‌సి హెచ్ శారమ్మ పుణ్యవతి సులోచన హైమ ఆదిలక్ష్మి ఆశా కార్యకర్తలు ఫార్మసిస్టులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పాలంకరణ వేడుకలలో బివిఎన్‌సి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని నుచ్చుపొద పంచాయితీ తిరగలదిన్నె గ్రామంలో ఒంటెరు నాగరాజు కుమార్తె నాగసన పుష్పలంకరణ వేడుకలు బుధవారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ వేడుకలలో తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు పాల్గొని నాగసనను ఆశీర్వదించారు.

కంటి శస్త్ర చికిత్సకు తరలింపు

విశాలాంధ్ర-తాళ్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా తూర్పు గంగవరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పరిధిలో కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సల కొరకు గుర్తించిన 48 మందిని గురువారం ప్రత్యేక వాహనం ద్వారా గుంటూరు శంకర కంటి వైద్యశాలకు తరలించారు. గుంటూరు జిల్లా పెదకాకాని వద్దగల శంకర నేత్రాలయం వైద్యశాలకు వారి ప్రత్యేక వాహనంలో 48 మందిని తరలించినట్లు వైద్యాధికారి డాక్టర్ బి రత్నం తెలిపారు. తూర్పు గంగవరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నుండి వారిని తరలించారు .వివిధ గ్రామాలలో కంటి దృష్టి లోపాలు ఉన్న వారిని గుర్తించి 48 మందిని గుర్తించామని వారిని శస్త్ర చికిత్స కొరకు కాకాని శంకర నేత్రాలయ వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో వైద్యులు డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది, వైద్య సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు శాఖ గ్రంథాలయంలో ప్రభుత్వ నిబంధన మేరకు దసరా సెలవుల సందర్భంగా చదువు అంటే మాకు ఇష్టం కార్యక్రమం ఐదవరోజు గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు కథలు చెప్పి, మరల వారితో చెప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో సుమారు పదిమంది విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. గురువారం నాడు విద్యార్థులకు వ్యాసం పోటీలు నిర్వహించడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఉపాధ్యాయులైన అనింద్రారెడ్డి, ఎం ప్రకాష్, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దేవినవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలం లోనినాగేళ్లముడిపి గ్రామం లో వెలసిన యున్న అతి పురాతన ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని అమ్మవారి ఆలయం లోదేవి నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు సాయంత్రం గణపతి పూజ,శ్రీచక్ర నవావరణం సహిత కుంకుమార్చన, మహా నివేదన, మంగళ హారతి భక్తకోటి జనసందోహం నడుమ అట్టహసంగా ఆలయంలో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలను చూసేం దుకు గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో ఉన్న గ్రామ ప్రజలు, భక్తులు వేకువ జాముననే ఆలయానికి చేరుకొని వారి వారి భక్తిని చాటుకున్నారు. ప్రతి ఏడాది ఈ గ్రామంలో అమ్మవారి వేడుకలను నవరాత్రుల్లో భాగంగా గ్రామంలోని ప్రజలందరూ కలిసి నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి వారి మొక్కులను తీర్చుకొని వెళ్తుంటారు. మండలంలో నాగేళ్ల ముడుపు గ్రామంలో వెలసిన శ్రీ పర్వత వర్ధిని అమ్మవారి ఆలయం మంచి విశిష్టత కలిగిన ఆలయంగా పేరు ప్రఖ్యాతలు పొందడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

ప్రజల చెంతకే వైద్యం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజల చెంతకు పాలనే కాదు వైద్యాన్ని కూడా తీసుకువచ్చిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన దేశ చరిత్రలో మైలురాయిగా మిగిలిపోతుందని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, మండల జే సి ఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి అన్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో గురువారం ఆ గ్రామ సర్పంచి నంబూరి లీలమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎన్‌విఎల్ హను మంతరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల హాయంలో ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలంటేనే జనం భయపడే వారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, ఒంగోలు రిమ్స్ స్పెషలిస్ట్ వైద్యులు ఫిరోజ్ అన్వర్, ప్రియాంక తో పాటు మారెళ్ళ ముండ్లమూరు వైద్యాధి కారులు బి మధు శంకర్, వి జ్యోతి లు సిహెచ్ఓ వెంకటరావు, హెచ్ఇ కే ఏ రాజు, హెచ్ వి కే అంజమ్మ, సూపర్వైజర్ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే యం యం సుభాని ఎంఎల్ఓ భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి, ఏఎన్ఎం ఇందిరా ప్రియదర్శిని, ఎంఎల్‌హెచ్‌పి కే శశి, కే జయశ్రీ, వి రాజేశ్వరి, బి రత్నకుమారి, ఎం దీప్తి, ఎం శరణ్య, వి కిరణ్, 104 సిబ్బంది వెంకట ప్రసాద్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఉపాధి పనులు గుర్తించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా అమలవుతున్న పనులకు సంబంధించి గ్రామాల్లో ఏఏ పనులు అవసర మవుతాయో వాటిని గుర్తించాలని ఉపాధి పథకం క్వాలిటీ కంట్రోల్ డి ఈ శాంతారావు అన్నారు. స్థానిక వైకెపి కార్యాలయంలో గురువారం ముండ్లమూరు తాళ్లూరు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాలలో 97 రకాల పనులను గుర్తించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్‌అసిస్టెంట్లు సంయుక్తంగా గ్రామాల్లో తిరిగి గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజల సహకారంతో పనులు గుర్తించాలని తెలిపారు. పనులు గుర్తింపులో జాప్యం జరిగితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు ఎంపీడీవో ఎన్‌విఎల్ హనుమంతరావు, తాళ్లూరు ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు, ఏపీవో బి మురళి, ఈసీ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా వైవీ రమణయ్య

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు ఎస్సైగా వైవి రమణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన బి ప్రేమ్ కుమార్‌ను ఒంగోలు విఆర్ కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో కొండేపి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వైవి రమణయ్యను తాళ్లూరుకు బదిలీ చేస్తున్నట్లు ఎస్పీ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం రమణయ్య ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్ఐ మోహన్ రావు, పోలీస్ సిబ్బంది ఆయనను అభినందించారు. మండలంలో శాంతి భద్రత కాపాడడానికి తన వంతు కృషి నిర్వహిస్తానని, ఎక్కడ శాంతిభద్రతల విష యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకు రుణాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సాగు ఖర్చులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గురువారం ఏపీఎం పి దేవరాజ్‌తో కలిసి రుణ మంజూరు పత్రాలను ప్రదర్శించారు. వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పొదుపు విధానము, పుస్తక నిర్వహణ, సకాలంలో చెల్లింపుల విధానము, తదితర వాటి ఆధారంగా బ్యాంకులు సాగు ఖర్చులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, తాళ్లూరు మండలంలో 146 ఎఫ్ పి జి రైతు పొదుపు సంఘాలు ఉన్నాయని వీరు గత పది సంవత్సరాల నుండి పొదుపు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కెనరా బ్యాంకు పరిధిలోని 60 గ్రూపులకు మూడు కోట్ల రూపాయలు రుణాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పి దేవరాజ్, బ్యాంకు సిబ్బంది ,గ్రామ వ్యవసాయ సహాయకులు సుష్మ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలం, కేతగుడిపిగ్రామ పంచాయతీ లోనిస్థానిక సచివాలయం వద్ద రిలయన్స్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ ఉమాదేవి ఎఫర్ట్ సంస్థ సంయుక్తంగా గ్రామ ప్రణాళిక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ గ్రామ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేతకుడు సర్పంచి డి పెద్ద మస్తాన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామము అభివృద్ధి చెందాలంటే అది మన చేతుల్లోనే ఉందనిఅన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ పి గోపికృష్ణ రైతులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతిలో అమృత కలశ యాత్ర

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక మంగమూరు రోడ్‌లోని శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజ్‌లో మేరి మట్టి - మేరీ దేశ్ (అమృత కలశ యాత్ర) కార్యక్రమం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ వి రమణారెడ్డి మాట్లాడుతూ "మేరి మట్టి - మేరీ దేశ్" అమృత కలశ యాత్రా కార్యక్రమం గొప్ప భారత దేశాన్ని సృష్టించాలనే ఆలోచనతో ప్రతి వ్యక్తిని, కుటుంబాన్ని దానిలో భాగ స్వాము లుగా చేయాలనే లక్ష్యంతో అమృత కలశం కుండలతో మట్టిని సేకరించటం వలన భారత దేశం యొక్క భిన్నత్వంలో ఏకత్వంను, భూమిని తల్లిగా గౌరవించడాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల ప్రజా పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. కళాశాల డైరెక్టర్స్ ఏ గణేష్‌రెడ్డి, ఏ గంగా శంకర్‌రెడ్డి, సీఈవో ఎన్ వెంకట సురేష్, పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని ఆకులపాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీవో పి.రత్న జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. మండల వైసీపీ నాయకులు చింతపల్లి హరిబాబు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఆరోగ్యం ఉండడానికి ఉపయోగపడుతుంది అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్యం విద్య పట్ల ఎంతో శ్రద్ధ చూపి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి ప్రాజెక్టు డైరెక్టర్ సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసే స్టాల్ బాగున్నాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ డాక్టర్ ఏ.దివ్య రిమ్స్ డాక్టర్లు పాల్గొన్నారు.

చదవడం నాకిష్టం

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యములో చదవటం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దసరా సెలవులలో పిల్లలందరికీ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉదయం పిల్లలకు పాటలపోటీ మరియు వక్తృత్వ పోటీలు, పద్యాలు పోటీలు నిర్వహించారు. గ్రామస్థులు తమ పిల్లలను చదవటం నాకిష్టం కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేయాలని కోరారు.

లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండీ గురువారం లెక్కించారు. 13/6/23 నుండి18/10/23 వరకు వచ్చిన హుండీ ఆదాయం 3,43,102 రూపాయలు వచ్చినట్లు చైర్మన్ పామర్తి మాధవరావు గుడి కార్య నిర్వాహన అధికారి పి కృష్ణవేణి తెలిపారు. ఈ లెక్కింపులో పాలక మండల సభ్యులు ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు ఉన్నారు.

విద్యార్థి నిఖిల్ చంద్‌కి అభినందనలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఇన్స్పైర్ మనక్ జాతీయ పోటీలలో ప్రకాశం జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లలచెరువు విద్యార్థి మల్లెల నిఖిల్ చంద్ టాప్ 60కి ఎంపిక అయ్యాడు. నిఖిల్ ప్రదర్శించిన ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఫోర్ వే యక్సామిషన్ అనే ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో టాప్ 60లో ఎంపిక అయ్యింది. ఈ నెల 8 నుండి 11 వరకు తేదీల్లో న్యూ ఢిల్లీ జరిగిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనకు పోటీలలో పాల్గొన్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున మొత్తం 35 మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన నిఖిల్ చంద్‌ను గైడు ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలీని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అభినందించారు. జిల్లా విద్యా శాఖ అధికారి వి.ఎస్.సుబ్బారావు విద్యార్థికి 10వేల రూపాయలను కలెక్టర్ ద్వారా నిఖిల్ చందుకి అందించారు.

పంచాయతీ నిధులను కేంద్రం రాబట్టాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కేంద్రం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బిల్లులకు దారిమళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం ఆయా పంచాయతీలకు తిరిగి రాబట్టాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు.